

manisakshiteluguda liy@gmail.com

మణి సాక్షి MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Kurnool, Chittoor, Visakhapatam, Prakasham

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

సంపుటి 03 , సంచిక : 23, గురువారం 08 - 10 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/, సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్




తెలంగాణ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. రెండు డీఏలు మంజూరు

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ శుభవార్త చెప్పింది ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు మంజూరు చేస్తూ రాష్ట్ర సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 2024 నుంచి డీఏ 33.67 శాతం నుంచి 37.31 శాతానికి పెంచింది.


హైదరాబాద్, అక్టోబర్ 7: తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ శుభవార్త చెప్పింది ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు మంజూరు చేస్తూ రాష్ట్ర సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 2024 నుంచి డీఏ 33.67 శాతం నుంచి 37.31 శాతానికి పెంచింది. అలాగే జూలై 2024 నుంచి డీఏ 37.31 శాతం నుంచి 40.04 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా 2015 పే స్కేల్ ఉద్యోగులకు కూడా డీఏ 73.344 శాతం నుంచి 78.06 శాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జూలై 2024 నుంచి 78.06 శాతం నుంచి 81.728 శాతానికి, 2020 పే స్కేల్ ఉద్యోగులకు డీఏ 37.31 శాతం నుంచి 40.04 శాతానికి పెంచింది. యూజీసీ, ఏఐసీటీఈ పే స్కేళ్ల ఉద్యోగులకు కూడా డీఏ పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2016 పే స్కేల్ ఉద్యోగులకు డీఏ 46 శాతం నుంచి 50 శాతానికి, జూలై 2024 నుంచి డీఏ 50 శాతం నుంచి 53 శాతానికి పెంచింది. అలాగే 2006 పే స్కేల్ ఉద్యోగులకు డీఏ 230 శాతం నుంచి 239 శాతానికి, జూలై 2024 నుంచి 239 శాతం నుంచి 246 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.

పెంచిన డీఏ అక్టోబర్ 2026 జీతంతో కలిపి నవంబర్ 1న చెల్లించనున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. జనవరి 2024 నుంచి సెప్టెంబర్ 2026 వరకు ఉన్న డీఏ బకాయిలను 33 వాయిదాల్లో ప్రభుత్వం చెల్లించనుంది. అదే విధంగా జూలై 2024 నుంచి సెప్టెంబర్ 2026 వరకు ఉన్న డీఏ బకాయిలను 27 వాయిదాల్లో చెల్లింపులు జరుపనుంది. డీఏ బకాయిలను ఉద్యోగుల



రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి

భారత్ 3-పాయింట్ ఫార్ములా.. అవేంటంటే?



రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో ఏర్పడుతున్న నష్టాన్ని తగ్గించేందుకు భారత్ కీలక ప్రతిపాదన చేసింది. యుద్ధం వెంటనే పూర్తిగా ఆగకపోయినా.. దాని ప్రభావాన్ని తగ్గించేలా మూడు అంశాలతో కూడిన సంధి ప్రణాళికను సూచించింది. ఇంధన కేంద్రాలపై దాడులు ఆపడం, నల్ల సముద్రం ద్వారా ధాన్యం, ఇంధన రవాణాను కొనసాగించడం, వాణిజ్య నౌకలపై దాడులు నిలిపివేయడం ఇందులో ఉన్నాయి.

భారత్ ప్రతిపాదించిన తొలి అంశం ఇంధన కేంద్రాలు, ఇతర కీలక మౌలిక వసతులపై దాడులు నిలిపివేయడం. విద్యుత్, ఇంధన వ్యవస్థలు దెబ్బతినకుండా చూడటం ద్వారా ప్రజల రోజువారీ జీవితం, ఆర్థిక కార్యకలాపాలపై యుద్ధ ప్రభావాన్ని తగ్గించవచ్చని భారత్ భావిస్తోంది.

రెండో అంశం నల్ల సముద్రం రేవుల నుంచి ధాన్యం, ఇంధనం, సరకుల రవాణా కొనసాగించడం. యుద్ధం కారణంగా కీలక సరఫరా మార్గాలు దెబ్బతినకుండా చూడాలని భారత్ సూచించింది. ఆహారం, ఇంధన సరఫరాలో అంతరాయం రాకుండా ఇది ఉపయోగపడుతుందని భావిస్తోంది.

మూడో అంశం వాణిజ్య నౌకల భద్రత. నల్ల సముద్రంలో వాణిజ్య నౌకలపై దాడులు పూర్తిగా ఆపాలని భారత్ ప్రతిపాదించింది. ఇప్పటివరకు జరిగిన చర్చల్లో ధాన్యం రవాణాకు ఎక్కువ ప్రాధాన్యం ఉండగా.. భారత్ మాత్రం అన్ని వాణిజ్య నౌకలకు భద్రత కల్పించే అంశాన్ని ముందుకు తెచ్చింది.


ఇంధన కేంద్రాలపై దాడులు ఆపాలని సూచన

ధాన్యం, ఇంధన రవాణా కొనసాగించాలని హితవు

వాణిజ్య నౌకలపై దాడులు ఆపాలని ప్రతిపాదన

నల్ల సముద్రంలో వాణిజ్యానికి భద్రత కల్పించాలన సూచన

2024లో జైశంకర్ కీవ్ పర్యటనలో ప్రతిపాదన



25 ఏళ్ల పాలనపై ప్రధాని మోదీ ప్రసంగం.. కీలక అంశాలివే..

దేశ అభివృద్ధి లక్ష్యాలకు మరింత ఊపునిచ్చేలా ప్రధాని నరేంద్ర మోదీ కొత్త నినాదాన్ని ఇచ్చారు. 'మనం సాధిస్తాం' అనే సంకల్పంతో భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు.

న్యూఢిల్లీ: దేశ అభివృద్ధి లక్ష్యాలకు మరింత ఊపునిచ్చేలా ప్రధాని నరేంద్ర మోదీ కొత్త నినాదాన్ని ఇచ్చారు. 'మనం సాధిస్తాం' అనే సంకల్పంతో భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. తన 25 ఏళ్ల ప్రజా సేవ పూర్తయిన సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలు, భారత్ లక్ష్యాలను ఆయన ప్రస్తావించారు. దేశం చిన్న లక్ష్యాలతో సంతృప్తి చెందకూడదని, భారీ ఆశయాలతో ముందుకు సాగాల్సిన సమయం ఇదేనని ప్రధాని మోదీ అన్నారు. ఈ మేరకు ఐదు కీలక లక్ష్యాలను ప్రకటించారు. ప్రపంచంలోని టాప్-3 ఆర్థిక వ్యవస్థల్లో భారత్‌ను నిలపడం, ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించడం, ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగడం, ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడం, అంతరిక్షంలో మానవుడిని అడుగుపెట్టించడం తమ ప్రధాన సంకల్పాలని ప్రధాని తెలిపారు. మోదీ ఒక్కో

యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్..

రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!



బొగ్గు లింకేజీ లేకుండానే ప్లాంట్ కట్టి ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని భట్టి ఆరోపణ

గరిష్ఠ డిమాండ్ ఉన్నా రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని వెల్లడి

జెన్‌కో, ట్రాన్స్‌కోల ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన డిప్యూటీ సీఎం

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. బొగ్గు సరఫరాకు సరైన ఏర్పాట్లు చేయకుండానే ప్లాంట్‌ను నిర్మించి రాష్ట్ర ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని ఆరోపించారు. ఈ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన సూటిగా ప్రశ్నించారు.

ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తోందని స్పష్టం చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే, ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేయడం సరికాదన్నారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు ఇలా బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం తగదని హితవు పలికారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి నుంచి బొగ్గు లింకేజీ ఇస్తామని హామీ ఇచ్చి యాదాద్రి ప్లాంట్‌ను ప్రారంభించిందని, కానీ ప్లాంట్‌కు అవసరమైన జీ9 గ్రేడ్ బొగ్గు సింగరేణిలో అందుబాటులో లేదని భట్టి గుర్తుచేశారు. సింగరేణి నుంచి 7 మిలియన్ టన్నులు, మిగిలింది దిగుమతి చేసుకుంటామని ఒప్పందాలు చేసుకున్నా, బీఆర్ఎస్ హయాంలో వాటిని నెరవేర్చలేదని విమర్శించారు. బొగ్గు

సిర్పూర్-కాగజ్‌నగర్ రైలులో మంటలు.. తప్పిన ముప్పు



సిర్పూర్-కాగజ్‌నగర్ రైలులో స్వల్ప అగ్నిప్రమాదం

యాదాద్రి జిల్లా బీబీనగర్ సమీపంలో ఘటన

బ్రేక్ లైనర్, చక్రం రాపిడితో చెలరేగిన మంటలు

ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదని వెల్లడి

మరమ్మతుల తర్వాత రైలు తిరిగి ప్రయాణం

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్.. రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!

బొగ్గు లింకేజీ లేకుండానే ప్లాంట్ కట్టి ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని భట్టి ఆరోపణ గరిష్ఠ డిమాండ్ ఉన్నా రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని వెల్లడి జెన్‌కో, ట్రాన్స్‌కోల ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన డిప్యూటీ సీఎంతెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. బొగ్గు సరఫరాకు సరైన ఏర్పాట్లు చేయకుండానే ప్లాంట్‌ను నిర్మించి రాష్ట్ర ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని ఆరోపించారు. ఈ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన సూటిగా ప్రశ్నించారు.

ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తోందని స్పష్టం చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే, ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేయడం సరికాదన్నారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు ఇలా బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం తగదని హితవు పలికారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి నుంచి బొగ్గు లింకేజీ ఇస్తామని హామీ ఇచ్చి యాదాద్రి ప్లాంట్‌ను ప్రారంభించిందని, కానీ ప్లాంట్‌కు అవసరమైన జీ9 గ్రేడ్ బొగ్గు సింగరేణిలో అందుబాటులో లేదని భట్టి గుర్తుచేశారు. సింగరేణి నుంచి 7 మిలియన్ టన్నులు, మిగిలింది దిగుమతి చేసుకుంటామని ఒప్పందాలు చేసుకున్నా, బీఆర్ఎస్ హయాంలో వాటిని నెరవేర్చలేదని విమర్శించారు. బొగ్గు అనుసంధానం లేకుండానే ప్లాంట్‌ను నిర్మించారా లేదా అనే దానిపై హరీశ్‌రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేసి మూడు యూనిట్లను ప్రారంభించిందని భట్టి వివరించారు.

జెన్‌కో, ట్రాన్స్‌కోలను ప్రైవేటీకరిస్తారంటూ వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాలు విద్యుత్ అంశంపై రాద్ధాంతం చేస్తున్నాయని, తమ ప్రభుత్వానికి ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

25 ఏళ్ల పాలనపై ప్రధాని మోదీ ప్రసంగం.. కీలక అంశాలివే..

దేశ అభివృద్ధి లక్ష్యాలకు మరింత ఊపునిచ్చేలా ప్రధాని నరేంద్ర మోదీ కొత్త నినాదాన్ని ఇచ్చారు. 'మనం సాధిస్తాం' అనే సంకల్పంతో భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు.

న్యూఢిల్లీ: దేశ అభివృద్ధి లక్ష్యాలకు మరింత ఊపునిచ్చేలా ప్రధాని నరేంద్ర మోదీ కొత్త నినాదాన్ని ఇచ్చారు. 'మనం సాధిస్తాం' అనే సంకల్పంతో భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. తన 25 ఏళ్ల ప్రజా సేవ పూర్తయిన సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలు, భారత్ లక్ష్యాలను ఆయన ప్రస్తావించారు.దేశం చిన్న లక్ష్యాలతో సంతృప్తి చెందకూడదని, భారీ ఆశయాలతో ముందుకు సాగాల్సిన సమయం ఇదేనని ప్రధాని మోదీ అన్నారు. ఈ మేరకు ఐదు కీలక లక్ష్యాలను ప్రకటించారు. ప్రపంచంలోని టాప్-3 ఆర్థిక వ్యవస్థల్లో భారత్‌ను నిలపడం, ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించడం, ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగడం, ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడం, అంతరిక్షంలో మానవుడిని అడుగుపెట్టించడం తమ ప్రధాన సంకల్పాలని ప్రధాని తెలిపారు. మోదీ ఒక్కో లక్ష్యాన్ని ప్రస్తావించిన ప్రతిసారీ సభలోని ప్రజలు, కార్యకర్తలు 'మనం సాధిస్తాం' అంటూ ఉత్సాహంగా స్పందించారు. కాగా, ఈ ఉత్సాహం దేశ ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిందని మోదీ పేర్కొన్నారు.

కరోనా మహమ్మారి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్య సంక్షోభం వంటి ప్రపంచ సవాళ్ల మధ్య భారత్ ఆర్థికంగా స్థిరంగా ముందుకు సాగిందని ప్రధాని చెప్పారు. గతంలో సంక్షోభం వస్తే భారత ఆర్థిక వ్యవస్థపై ఆందోళన ఉండేదని, ఇప్పుడు భారత్ స్థైర్యం గురించి ప్రపంచం మాట్లాడుతోందన్నారు. మరోవైపు, తయారీ రంగాన్ని బలోపేతం చేసి, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తూ ఆర్థిక శక్తిని పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఐదు లక్ష్యాల ద్వారా 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడమే అంతిమ లక్ష్యమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

తెలంగాణ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. రెండు డీఏలు మంజూరు

హైదరాబాద్, అక్టోబర్ 7: తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ శుభవార్త చెప్పింది ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు మంజూరు చేస్తూ రాష్ట్ర సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 2024 నుంచి డీఏ 33.67 శాతం నుంచి 37.31 శాతానికి పెంచింది. అలాగే జూలై 2024 నుంచి డీఏ 37.31 శాతం నుంచి 40.04 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా 2015 పే స్కేల్ ఉద్యోగులకు కూడా డీఏ 73.344 శాతం నుంచి 78.06 శాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జూలై 2024 నుంచి 78.06 శాతం నుంచి 81.728 శాతానికి, 2020 పే స్కేల్ ఉద్యోగులకు డీఏ 37.31 శాతం నుంచి 40.04 శాతానికి పెంచింది. యూజీసీ, ఏఐసీటీఈ పే స్కేళ్ల ఉద్యోగులకు కూడా డీఏ పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2016 పే స్కేల్ ఉద్యోగులకు డీఏ 46 శాతం నుంచి 50 శాతానికి, జూలై 2024 నుంచి డీఏ 50 శాతం నుంచి 53 శాతానికి పెంచింది. అలాగే 2006 పే స్కేల్ ఉద్యోగులకు డీఏ 230 శాతం నుంచి 239 శాతానికి, జూలై 2024 నుంచి 239 శాతం నుంచి 246 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన డీఏ అక్టోబర్ 2026 జీతంతో కలిపి నవంబర్ 1న చెల్లించనున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. జనవరి 2024 నుంచి సెప్టెంబర్ 2026 వరకు ఉన్న డీఏ బకాయిలను 33 వాయిదాల్లో ప్రభుత్వం చెల్లించనుంది. అదే విధంగా జూలై 2024 నుంచి సెప్టెంబర్ 2026 వరకు ఉన్న డీఏ బకాయిలను 27 వాయిదాల్లో చెల్లింపులు జరుపనుంది. డీఏ బకాయిలను ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

సిర్పూర్-కాగజ్‌నగర్ రైలులో మంటలు.. తప్పిన ముప్పు

సిర్పూర్-కాగజ్‌నగర్ రైలులో స్వల్ప అగ్నిప్రమాదం.యాదాద్రి జిల్లా బీబీనగర్ సమీపంలో ఘటన బ్రేక్ లైనర్, చక్రం రాపిడితో చెలరేగిన మంటలు ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదని వెల్లడి మరమ్మతుల తర్వాత రైలు తిరిగి ప్రయాణంయాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ సమీపంలో బుధవారం ఉదయం సిర్పూర్-కాగజ్‌నగర్ వెళుతున్న రైలులో స్వల్ప అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనతో ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. అయితే, రైల్వే సిబ్బంది అప్రమత్తతతో వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది.వివరాల్లోకి వెళితే, రైలు బీబీనగర్ స్టేషన్ సమీపానికి చేరుకుంటున్న క్రమంలో, ఒక బోగీ చక్రానికి బ్రేక్ లైనర్‌లు పట్టేయడంతో ఏర్పడిన రాపిడి వల్ల పొగలు, మంటలు చెలరేగాయి. దీనిని వెంటనే గమనించిన కో-పైలట్, లోకో పైలట్‌ను అప్రమత్తంచేయడంతో రైలును బీబీనగర్ రైల్వే స్టేషన్‌లో నిలిపివేశారసమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది, అగ్నిమాపక దళం హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ప్రయాణికులెవరికీ ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. అనంతరం సాంకేతిక సిబ్బంది అవసరమైన మరమ్మతులు పూర్తి చేయడంతో రైలు తిరిగి సిర్పూర్-కాగజ్‌నగర్‌కు బయలుదేరింది. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి భారత్ 3-పాయింట్ ఫార్ములా.. అవేంటంటే?

ఇంధన కేంద్రాలపై దాడులు ఆపాలని సూచన ధాన్యం, ఇంధన రవాణా కొనసాగించాలని హితవు

వాణిజ్య నౌకలపై దాడులు ఆపాలని ప్రతిపాదన నల్ల సముద్రంలో వాణిజ్యానికి భద్రత కల్పించాలన సూచన 2024లో జైశంకర్ కీవ్ పర్యటనలో ప్రతిపాదనరష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో ఏర్పడుతున్న నష్టాన్ని తగ్గించేందుకు భారత్ కీలక ప్రతిపాదన చేసింది. యుద్ధం వెంటనే పూర్తిగా ఆగకపోయినా.. దాని ప్రభావాన్ని తగ్గించేలా మూడు అంశాలతో కూడిన సంధి ప్రణాళికను సూచించింది. ఇంధన కేంద్రాలపై దాడులు ఆపడం, నల్ల సముద్రం ద్వారా ధాన్యం, ఇంధన రవాణాను కొనసాగించడం, వాణిజ్య నౌకలపై దాడులు నిలిపివేయడం ఇందులో ఉన్నాయి.

భారత్ ప్రతిపాదించిన తొలి అంశం ఇంధన కేంద్రాలు, ఇతర కీలక మౌలిక వసతులపై దాడులు నిలిపివేయడం. విద్యుత్, ఇంధన వ్యవస్థలు దెబ్బతినకుండా చూడటం ద్వారా ప్రజల రోజువారీ జీవితం, ఆర్థిక కార్యకలాపాలపై యుద్ధ ప్రభావాన్ని తగ్గించవచ్చని భారత్ భావిస్తోంది.

రెండో అంశం నల్ల సముద్రం రేవుల నుంచి ధాన్యం, ఇంధనం, సరకుల రవాణా కొనసాగించడం. యుద్ధం కారణంగా కీలక సరఫరా మార్గాలు దెబ్బతినకుండా చూడాలని భారత్ సూచించింది. ఆహారం, ఇంధన సరఫరాలో అంతరాయం రాకుండా ఇది ఉపయోగపడుతుందని భావిస్తోంది.

మూడో అంశం వాణిజ్య నౌకల భద్రత. నల్ల సముద్రంలో వాణిజ్య నౌకలపై దాడులు పూర్తిగా ఆపాలని భారత్ ప్రతిపాదించింది. ఇప్పటివరకు జరిగిన చర్చల్లో ధాన్యం రవాణాకు ఎక్కువ ప్రాధాన్యం ఉండగా.. భారత్ మాత్రం అన్ని వాణిజ్య నౌకలకు భద్రత కల్పించే అంశాన్ని ముందుకు తెచ్చింది.

ఇదే భారత ప్రతిపాదనను ప్రత్యేకంగా నిలబెడుతోంది. గతంలో వచ్చిన కొన్ని ప్రతిపాదనలు ధాన్యం రవాణాపైనే దృష్టి పెట్టాయి. అమెరికా ప్రతిపాదన ప్రధానంగా ఇంధన కేంద్రాలపై దాడులు ఆపే అంశానికి పరిమితమైంది. భారత్ మాత్రం ఇంధన వసతులు, సరకుల రవాణా, వాణిజ్య నౌకల భద్రతను ఒకే ప్రణాళికలో చేర్చింది.

విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ 2024 సెప్టెంబరు 3న కీవ్ పర్యటన సందర్భంగా ఈ ప్రతిపాదనను ముందుకు తెచ్చినట్లు సమాచారం. రష్యా-ఉక్రెయిన్ వివాదానికి చర్చలు, దౌత్య మార్గమే పరిష్కారమని భారత్ మొదటి నుంచి చెబుతోంది. యుద్ధం పూర్తిగా ముగిసే వరకు కనీసం కీలక రంగాల్లో దాడులను తగ్గించడం ద్వారా నష్టాన్ని నియంత్రించాలన్నది ఈ ప్రతిపాదన ఉద్దేశం.

అర్హులైన ప్రతి గిరిజన విద్యార్థికి ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ అందేలా చర్యలు ఈ నెలాఖరులోగా దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్...

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 08:



జిల్లాలో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న అర్హులైన గిరిజన విద్యార్థులందరూ ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకునేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ ఆదేశించారు. అర్హత ఉన్న ఒక్క విద్యార్థి కూడా స్కాలర్‌షిప్‌కు దూరం కాకుండా, ఈ నెలాఖరులోగా 100 శాతం దరఖాస్తులు పూర్తయ్యేలా పాఠశాలల వారిగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌కు అర్హులని తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.2 లక్షల లోపు ఉన్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ-పాస్ (వూూూ) పోర్టల్ ద్వారా ఈ నెలాఖరులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.విద్యార్థులకు అవసరమైన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు సంబంధిత తహసీల్దార్లతో సమన్వయం చేసుకుని అర్హులైన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.బ్యాంకు ఖాతాలు లేని విద్యార్థుల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎల్‌డీఎం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని బ్యాంకింగ్ కరస్పాండెంట్ల సహకారంతో అర్హులైన విద్యార్థులకు బ్యాంకు ఖాతాలు తెరిపించాలని పేర్కొన్నారు. స్కాలర్‌షిప్ మొత్తాలు విద్యార్థుల ఖాతాల్లో నేరుగా జమయ్యేలా అవసరమైన ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.పాఠశాలల వారిగా అర్హులైన విద్యార్థుల వివరాలను సేకరించి, దరఖాస్తు చేసిన వారి సంఖ్యను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. దరఖాస్తుల ప్రక్రియలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించి, విద్యార్థులకు అవసరమైన తగిన సహాయాన్ని అందించాలని ఆదేశించారు.గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్‌షిప్ పథకాన్ని అర్హులైన ప్రతి విద్యార్థికి చేరవేయడమే లక్ష్యంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. జిల్లాలో అర్హులైన గిరిజన విద్యార్థులందరికీ 100 శాతం స్కాలర్‌షిప్‌లు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో డీటీడీఓ పల్లికొండ నరేష్, డీఈఓ కె.రాము, ఎల్‌డీఎం రాము, సంబంధిత అధికారులు, మండల విద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సాతారం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభంగ్రామీణుల ఆరోగ్యమే ప్రాధాన్యత.. ప్రతి పేదవాడికి వైద్యం అందుబాటులోకి తేవడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.....

జగిత్యాల,/ మల్లాపూర్ (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 08:

మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్,వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావు తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ

పేద, మధ్యతరగతి, గ్రామీణ ప్రజలకు వైద్యం అందని పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తోందన్నారు. వైద్యం కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించి, ప్రాథమిక ఆరోగ్య సేవలను గ్రామ స్థాయిలోనే అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

సాతారం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభంతో ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువయ్యాయని తెలిపారు. సాధారణ అనారోగ్య సమస్యలకు ప్రాథమిక చికిత్సతో పాటు ఆరోగ్య పరీక్షలు, వైద్య సలహాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే, వ్యాధిని ముందుగానే గుర్తించి నివారించడమే ప్రజారోగ్యంలో కీలకమని అన్నారు. ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, చిన్న ఆరోగ్య సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు.మహిళలు, గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆరోగ్య సేవలు సకాలంలో అందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేయాలని సూచించారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరోగ్య మౌలిక వసతులు భవనం వరకు పరిమితం కాకుండా ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించే కేంద్రాలుగా పనిచేయాలని అన్నారు. ఉప కేంద్రంలో సిబ్బంది అందుబాటులో ఉండేలా, అవసరమైన సేవలు నిరంతరాయంగా కొనసాగించేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ సాతారం ఆరోగ్య ఉప కేంద్రం అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు సులభతరమయ్యాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలు సకాలంలో అందేలా వైద్య సిబ్బంది విధులు నిర్వహించాలని సూచించారు.

ఉప కేంద్రం పనితీరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు అందుతున్న వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఆరోగ్య కార్యక్రమాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూలి కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు స్థానిక ప్రజలకు ఉపయోగకరమైన సదుపాయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు భరోసా కలుగుతుందని తెలిపారు.

ప్రాథమిక వైద్యం కోసం గ్రామస్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి తగ్గుతుందని, అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో మరిన్ని అభివృద్ధి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహారావు, డీఎం అండ్ హెచ్ఓ సుజాత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, మండల తహసీల్దార్, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.







మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

బగ్గుమన్న వర్గ విభేదాలు.మాగనూరు బీజేపీలో బీసీ--రెడ్డి వర్గాల మధ్య విభేదాలు బహిర్గతం?

నారాయణపేట జిల్లా/మాగనూరు:(మణి సాక్షి) న్యూస్ విలేఖరి దండు భీమ్ రాజ్ అక్టోబర్ 8:

మాగనూరు మండల కేంద్రంలో నిన్న జరిగిన భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో వర్గ విభేదాలు బహిర్గతమయ్యాయనే చర్చ స్థానికంగా జోరుగా సాగుతోంది.ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జిగా లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశం తూతూమంత్రంగా ముగిసిందని పలువురు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. సమావేశానికి మండల అధ్యక్షుడు జయానంద్ రెడ్డి అధ్యక్షత వహించారు.అయితే స్థానికంగా ఉన్న కొంతమంది బీసీ నాయకులకు సమావేశం గురించి సరైన సమాచారం ఇవ్వకుండా కార్యక్రమం నిర్వహించారనే అసంతృప్తి బీసీ నాయకుల్లో వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది.బీజేపీలో రెడ్డి వర్సెస్ బీసీ చర్చమాగనూరు మండలంలో బీజేపీ రాజకీయాల్లో “రెడ్డి వర్సెస్ బీసీ” అనే చర్చ ఇటీవల కాలంలో ఎక్కువైందని స్థానికంగా చర్చ జరుగుతోంది. పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ఎన్నికైన తర్వాత పార్టీలో ఒక వర్గానికి ఎక్కువ ప్రాధాన్యత లభిస్తోందని కొంతమంది బీసీ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.అయితే ఇవి కొంతమంది స్థానిక నాయకులు, కార్యకర్తలు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలు మాత్రమేనని, పార్టీ అధికారికంగా దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదని కూడా గమనించాల్సి ఉంది.బి. కొండయ్యకు గుర్తింపు లేదనే అసంతృప్తిడీకే అరుణ పార్టీలోకి రాకముందు నుంచే మాగనూరు ప్రాంతంలో బీజేపీ బలోపేతానికి కృషి చేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు బి. కొండయ్య నాయకత్వాన్ని గుర్తించాలని కొంతమంది బీసీ నాయకులు కోరుతున్నట్లు తెలుస్తోంది.పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడంలో కష్టపడిన పాత నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదనే అభిప్రాయాలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి.

ఇటీవల పార్టీలోకి వచ్చిన నాయకులకు, పాత కార్యకర్తలకు మధ్య సమన్వయం అవసరమని పలువురు కార్యకర్తలు పేర్కొంటున్నారు.

“పార్టీలో రెండు వర్గాలు ఉన్నాయా?”

ఈ అంశంపై బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిని వివరణ కోరగా, ఇటీవల కాలంలో పార్టీలో రెండు వర్గాల మధ్య విభేదాలు ప్రారంభమైన మాట వాస్తవమేనని ఆయన పేర్కొన్నట్లు సమాచారం.

పార్టీ బలోపేతం కోసం నాయకులందరూ విభేదాలను పక్కనపెట్టి కలిసి పనిచేయాలని, వ్యక్తిగత వర్గాల కంటే పార్టీ సిద్ధాంతం, కార్యకర్తల ఐక్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ శ్రేణుల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది.వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మాగనూరు బీజేపీలో నెలకొన్న ఈ అంతర్గత విభేదాలు ఏ దిశగా దారితీస్తాయో వేచి చూడాల్సిందే.

సర్పంచ్ ముద్ద రాములు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీహరి.....

నారాయణపేట జిల్లా (మణి సాక్షి)న్యూస్ విలేఖరి దండు భీమరాజ్ అక్టోబర్ 8

మాగనూరు మండలం కొల్పూర్ గ్రామ సర్పంచ్ ముద్ద రాములు ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబానికి ప్రభుత్వం సాయం అందేలా చూస్తూ అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మొహమ్మద్ మోసిన్...

మెట్ పల్లి (మణి సాక్షి) అక్టోబర్ 08:

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా మెట్ పల్లి పట్టణానికి చెందిన మొహమ్మద్ మోసిన్ నియమితులయ్యారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం మోసిన్ అందించిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు నందయ్య తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించి, తనపై నమ్మకం ఉంచిన మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



ఎన్‌హెచ్-63 భూసేకరణ బాధిత రైతులకు ఆర్బిట్రేషన్ విచారణ నిర్వహించిన జిల్లా కలెక్టర్...

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 08 :

జాతీయ రహదారి ఎన్‌హెచ్-63 విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు సంబంధించిన ఆర్బిట్రేషన్ విచారణను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌లి బుధవారం జగిత్యాల కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు.తి ప్పన్నపేట (16), అనంతారం ((03), పోరండ్ల ((02), తాటిపల్లి (03), తిమ్మాపూర్ (22) రాయపట్నం (68) కోరుట్ల (2), మేడిపల్లి (04) గ్రామాలకు చెందిన భూసేకరణ బాధితుల పరిహారానికి సంబంధించిన మొత్తం 120 మంది అవార్డుదారుల (ూఖ్ఘుతీఎవవం) కేసులపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా భూమి యజమానులు, వారి తరఫున న్యాయవాదులు తమ వాదనలు వినిపించగా, సంబంధిత అధికారులు అవసరమైన వివరాలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు.అలాగే, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ విచారణకు హాజరై సంబంధిత అంశాలపై వివరణ ఇచ్చారు. బాధిత రైతుల అభ్యర్థనలు, రికార్డులు, చట్టపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించి నిబంధనల మేరకు తగిన నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల, ఆర్డీవో మధుసూదన్, కలెక్టరేట్ జీ-సెక్షన్ సూపరింటెండెంట్ ఉదయ్ కుమార్, న్యాయవాదులు, భూసేకరణ బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ మార్కెట్ యార్డు లో నూతన భవనలను ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు...

మెట్ పల్లి (మణి సాక్షి) అక్టోబర్ 08:





మెట్ పల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ. 295.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ భవనం కమర్షియల్ కాంప్లెక్స్ ను రాష్ట్రఎస్సి,ఎస్టి, దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో వెలుమా కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నరసింహారావు కలిసి టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు మెరుగైన మార్కెట్ సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించేందుకు రైతులకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు మార్కెట్లను ఆధునికరణ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు నూతనంగా నిర్మించిన మార్కెట్ భవనం కమర్షియల్ కాంప్లెక్స్ ద్వారా రైతులకు వ్యాపారాలకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు మార్కెట్ అభివృద్ధితో స్థానికంగా వ్యాపార కార్యకలాపాలు కూడా మరింత విస్తరించే అవకాశం ఉంటుందని రైతుల సంక్షేమం వ్యవసాయ రంగ అభివృద్ధి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మార్కెట్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజేంగి నందయ్య,మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కిసాన్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఖతుబుద్దిన్ పాషా,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏలేటి వినోద్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎండి జాఫర్,జిల్లా కిసాన్ సేల్ ఉప అధ్యక్షుడు దామెర రాజశేఖర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఎఇ సేల్ చైర్మన్ చెరుకు సమ్మయ్య, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,పాత దాంరాజ్ పల్లి ఉప సర్పంచ్ ఇప్పపల్లి గణేష్,మాజీ ఎంపీటీసీ ఉమాజీ సర్పంచ్ సుదర్శన్,మాజీ ఉప సర్పంచ్ సల్ల సునీల్,మాజీ ఎంపీటీసీ సింగరపు అశోక్,వెంకట గిరి,బైండ్ల శ్రీకాంత్,గూడసోల్లు ముత్యం రెడ్డి,రెబ్బాస్ మల్లేష్,ఎట్టెం మల్లేష్, పరశురామ్, కళ్ళెం శ్రీనివాస్,కనుక దినేష్,దామ రాజేష్,పిట్టల వెంకటేష్,రాజేష్,సమీర్ సర్కార్,నల్లపోతరాజు శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా.. క్రీడల వైపు యువతను ప్రోత్సహించాలి

జూూా సీజన్-3ను ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్...

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్8:





జగిత్యాల పట్టణంలోని వివేకానంద స్వామి మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న జగిత్యాల ప్రీమియర్ లీగ్ (జూూా) సీజన్-3ను మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత డ్రగ్స్, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల వైపు మక్కువ పెంచుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు.యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిని ఆరోగ్యకరమైన మార్గంలో నడిపించాలనే ఉద్దేశంతో జగిత్యాల ప్రీమియర్ లీగ్ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి క్రీడా పోటీలకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలని ఆమె కోరారు.జూూా సీజన్-3లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన జ్యోతి లక్ష్మణ్, క్రీడాస్ఫూర్తితో పోటీపడి తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అకాడమీ హైట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చొక్కా నవీన్ కుమార్,ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలి

- రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా....

మంచిర్యాల,(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 08:





జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ లతో కలిసి ఎఈఆర్ఓ లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా మాట్లాడుతూ, ఎస్ఐఆర్-2026 లో భాగంగా జిల్లాలో మ్యాపింగ్ కాని, అసమోలీస్ ఓటర్ల సంబంధిత నోటీసులను పూర్తిగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 3 ఈఆర్ఓలు, 18 ఎఈఆర్ఓలు, అదనంగా కేటాయించబడిన 18 ఎఈఆర్ఓలు ఎస్ఐఆర్ సంబంధిత క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్ ప్రక్రియపై పని చేస్తున్నారని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని, నోటీసులు జారీ అయిన ప్రతి ఒక్కరు సంబంధిత డాక్యుమెంట్లను సమర్పించేలా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన 11 డాక్యుమెంట్లలో నుంచి మాత్రమే సంబంధిత ఓటర్లు డాక్యుమెంట్లు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్ణీత సమయంలోగా క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్ ప్రక్రియను పూర్తి చేయాలని, అవసరం మేరకు కుల ధ్రువీకరణ పత్రాలు నిబంధనలు మేరకు అందజేయడం జరిగిందని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఫారం 7 ద్వారా అందిన దరఖాస్తులను మరణ ధ్రువీకరణ పత్రం పరిశీలన, సంబంధిత కుటుంబ సభ్యుల ఆమోదం ద్వారా తీసి వేయాలని, అర్హత కలిగిన ఏ ఒక్కరూ కూడా ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి ఏజెంట్లకు అవసరమైన సమాచారాన్ని బూత్ స్థాయి అధికారుల ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లతో కలిసి ఎఈఆర్ఓ లు, అదనపు ఎఈఆర్ఓ లతో ఎస్ఐఆర్-2026 ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేసేందుకు తీసుకోవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. బూత్ స్థాయి అధికారులు ఫారం 7 దరఖాస్తుల పరిశీలన విషయంలో రిజిస్టర్ నిర్వహించి సంబంధిత పూర్తి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కమ్యూనిటీ సర్టిఫికెట్ నిబంధనలను అనుసరించి త్వరితగతిన జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో తరచూ సమావేశాలు ఏర్పాటు చేసి వివరాలు తెలియజేయాలని తెలిపారు. అంతకుముందు జిల్లాకు చేరుకున్న విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తో కలిసి జైపూర్ మండలం ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 111, 112 పోలింగ్ కేంద్రాలను సందర్శించి సంబంధిత బూత్ స్థాయి అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అభివృద్ధికి అందరి సమన్వయంతో కృషి రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలి

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి....

మందమర్రి,(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 08:

ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం మండలం వెంకటాపూర్ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎస్ఈ బానోత్ రాజన్న, మండల తహశీల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, గ్రామంలో విద్యుత్ సదుపాయాల విస్తరణ, రహదారుల అభివృద్ధి, పేదలకు సంక్షేమ పథకాల అమలు తదితర కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకు వెళ్ళవలసిన అవసరం ఉందని తెలిపారు. గ్రామంలో 33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు ఎంతో ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమమని, సబ్‌స్టేషన్ ఏర్పాటుకు భూమి కేటాయింపు విషయంలో కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని, కొందరు గ్రామస్తులు భూమి విషయమై తమను కలిసి విజ్ఞప్తి చేశారని, గ్రామ ప్రజల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందరి సహకారంతో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని, ఈ క్రమంలో సుమారు 3 కోట్ల రూపాయల వ్యయంతో సబ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు అందించడంతో పాటు ఉచిత విద్యుత్ పథకాల ద్వారా పేదలపై ఆర్థిక భారం తగ్గిస్తున్నామని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,. గ్రామంలో 32 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇండ్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంజూరైన ఇళ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులను గుర్తించి, ప్రభుత్వ సహకారంతో ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

పేద ప్రజలకు సామాజిక భద్రత కల్పించడంలో భాగంగా గ్రామానికి 38 పెన్షన్లు మంజూరయ్యాయని, అర్హులైన 38 మంది లబ్ధిదారులకు పెన్షన్లు అందనున్నాయని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా వారు భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదిగి మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో 10 వేల మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 100 కోట్ల రూపాయల వ్యయంతో ప్రత్యేక పాఠశాల ఏర్పాటు కానుందని, సిబిఎస్ఈ, రెసిడెన్షియల్ విద్యా సదుపాయాలతో సుమారు 2 వేల 500 మంది విద్యార్థులకు వసతితో కూడిన విద్యా సంస్థ ఏర్పాటు చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, ఈ అవకాశాలను స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల వరకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సదుపాయం అందించడం జరుగుతుందని, చికిత్స ఖర్చులు పెరిగిన సందర్భాలలో పేదలపై భారం పడకుండా ముఖ్యమంత్రి సహాయనిది నుండి ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు చిన్నచిన్న వైద్య అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లవలసిన పరిస్థితి లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామాలలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఎంఎల్ఎ కాలనీ నుండి ఆర్‌కె-5 వరకు సుమారు 4.7 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి 4.85 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, రాబోయే రోజులలో గ్రామంలోని అన్ని ప్రాంతాలలో అవసరమైన రహదారులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలలో రాత్రివేళ ప్రజలకు మెరుగైన వెలుతురు, భద్రత కల్పించేందుకు హైమాస్ లైట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అవసరమైన ప్రాంతాలను గుర్తించి దశలవారీగా హైమాస్ లైట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యువతకు స్థానికంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. డ్రైవింగ్ తదితర నైపుణ్యాలు కలిగిన యువత కొంతకాలం అనుభవం సంపాదించడంతో పాటు విదేశీ భాషలను నేర్చుకుంటే మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, జర్మన్ భాషలో శిక్షణ అందించి, జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే సుమారు 70 మంది యువతకు జర్మన్ భాషలో శిక్షణ కొనసాగుతోందని, పలువురు 4 నెలలుగా శిక్షణ పొందుతున్నారని, మరో 3, 4 నెలలలో శిక్షణ పూర్తి చేసిన వారికి జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నస్పూర్ మండల కేంద్రంలో జరిగిన రహదారి ప్రమాదంలో మృతి చెందిన వెంకటాపూర్ గ్రామస్థుల మృతికి సంతాపంగా మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పట్టణ మున్సిపల్ పరిధిలోని 24 వార్డులకు సంబంధించి సుమారు 15 కోట్ల రూపాయల



యుఐడిఎఫ్ నిధులతో 14వ వార్డులో అభివృద్ధి పనులకు మున్సిపల్ కమిషనర్ రాయలింగు తో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశల వారీగా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సుమారు 40 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు అమృత్ పథకం ద్వారా ఇంటింటికీ నల్లా కనెక్షన్లు అందించే కార్యక్రమం కొనసాగుతుందని, పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు సిసి మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, త్రాగునీరు, డ్రైనేజీ సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య...

మంచిర్యాల(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 08:

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు రావు, మండల విద్యాధికారి, గ్రామ సర్పంచ్ ఫయాజ్ లతో కలిసి సందర్శించి పాఠశాలలోని తరగతి గదులు, రిజిస్టర్లను తనిఖీ చేసి పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్ష తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేసే పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యే విధంగా బోధించాలని, ప్రతి విద్యార్థి విద్యా పురోగతిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక బోధన అందిస్తూ విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పర్యవేక్షించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం సకాలంలో అందేలా సంబంధిత అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



హైవే బ్రిడ్జి నిర్మాణానికి భూసేకరణపై క్షేత్రస్థాయిలో పరిశీలన

రైతులతో మాట్లాడి భూముల వివరాలపై ఆరా తీసిన అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 08:

వెల్గటూర్ మండలంలో హైవే బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి చేపట్టనున్న భూసేకరణ ప్రక్రియపై అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి. మధుసూదన్, బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు.

హైవే బ్రిడ్జి నిర్మాణం కోసం అవసరమైన భూములను అధికారులు పరిశీలించి, భూసేకరణకు సంబంధించిన అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడారు. ఆయా భూముల వివరాలు, భూసేకరణ వల్ల కలిగే ప్రభావం, రైతుల అభిప్రాయాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అధికారులు పేర్కొన్నారు.భూముల పరిశీలనలో భాగంగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న రికార్డులు, భూముల పరిస్థితిని పరిశీలించి, హైవే బ్రిడ్జి నిర్మాణ పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టారు.ఈ పరిశీలనలో మండల రెవెన్యూ అధికారి శేఖర్, రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాలలో పరిశుభ్రత, సురక్షిత త్రాగునీటిపై అవగాహన కల్పించాలి

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి...

మంచిర్యాల(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 08:

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించడంతో పాటు నీటి వనరుల పరిరక్షణ, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలం దాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బాలవికాస నీటి శుద్ధికరణ పథకాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, బాలవికాస నీటి శుద్ధికరణ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. 3 లక్షల 25 వేల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందని, 5 రూపాయలకు 20 లీటర్ల శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించడం, త్రాగునీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడం, నీటి కాలుష్యాన్ని నివారించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలలోని నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా గ్రామంలో 72 ఇండ్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గృహజ్యోతి పథకం క్రింద అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల విలువ గల కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడం జరుగుతుందని, వ్యయపరిమితి దాటిన వారికి ముఖ్యమంత్రి సహాయ





నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో సుమారు 10 వేల మంది ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని సోమనపల్లిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం 100 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే ప్రారంభించి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల కోసం పల్లె దవాఖానకు శంకుస్థాపన చేయడం జరిగిందని, 4 కోట్ల రూపాయలతో సిసి రహదారుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బతుకమ్మ కొరకు హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, బోర్లు ఏర్పాటు చేసి నీటిని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో గిరిజన మినీగురుకులం,మోడల్ స్కూల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.....

జగిత్యాల, మల్లాపూర్ (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 08:

మల్లాపూర్ మండలంలోని గిరిజన మినీ గురుకులం, టీజీ మోడల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం సందర్శించి, విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి, భోజనం, మౌలిక వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, విద్యార్థుల హాజరు, బోధనా విధానం, విద్యార్థుల విద్యా ప్రగతి, తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలనపరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యా పరిస్థితులు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, భోజనం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, బోధనా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులలో విద్యా సామర్థ్యాలు పెంపొందించేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యా సంస్థల్లో అవసరమైన అన్ని వసతులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పల్లికొండ నరేష్, జిల్లా విద్యాధికారి కె. రాము, తహసీల్దార్, ఎంపిడివో, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.